ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం



# పని గంటలు పెంపుదల దుర్మార్గం: సిపిఎం

**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**



ఆళ్లగడ్డ: లేబర్ కోడ్స్‌కు వ్యతిరేకంగా జూలై 9న యావత్ కార్మికవర్గం దేశవ్యాపితంగా సమ్మెకు సన్నద్ధమవుతున్న దశలో మన రాష్ట్రంలో పనిగంటలు పెంచుతూ రాష్ట్ర కేబినెట్ తీసుకున్న నిర్ణయాన్ని సిపియం పార్టీ ఆళ్లగడ్డ ఏరియా కమిటీగా ఖండిస్తున్నామని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు టి. రామ చంద్రుడు తెలిపారు. గురువారం ఆయన ఒక ప్రకటన ద్వారా మాట్లాడుతూ కార్మిక సంక్షేమం దృష్ట్యా లేబర్ కోడ్స్ అమలును రాష్ట్రంలో నిలిపివేయాలని సిపియం పార్టీ డిమాండ్ చేస్తున్నదన్నారు. 8 గంటల పనికోసం పోరాడి సాధించుకున్న కార్మికవర్గంపై 12 గంటల పనిని రుద్దుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ప్రజా వ్యతిరేకమని, కార్మికులకు ద్రోహం చేయడమే అన్నారు. కార్మికుల రక్తమాంసాలు హరించి వేసి కార్పొరేట్‌లకు ఇబ్బడిముబ్బడిగా లాభాలు కట్టబెట్టేందుకే చంద్రబాబు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నదని విమర్శించారు. శాస్త్ర సాంకేతిక అభివృద్ధి జరుగుతున్న కాలంలో ఏఐ విస్తరించి మానవ శ్రమను తగ్గిస్తున్న ఆధునిక యుగంలో పనిగంటలు తగ్గించాల్సింది పోయి పెంచడం దారుణమని , పైగా కనీస వేతనాలు పెంచడానికి ప్రభుత్వం సిద్ధపడలేదన్నారు. ఒకవైపు ధరలు పెరిగి శ్రామికుల జీవన ప్రమాణాలు పడిపోతున్నాయని, కొనుగోలు శక్తి తగ్గి ఆర్థిక మాంద్యానికి దారితీస్తున్నదన్నారు. ఈ స్థితిలో పనిగంటలు తగ్గించి అదనపు ఉపాధిని కల్పించాల్సిందిపోయి నిరుద్యోగాన్ని పెంచే ఈ చర్య అభివృద్ధి నిరోధకమైందన్నారు. తక్షణమే లేబర్ కోడ్స్‌ను, దాని అనుబంధ రూల్స్‌ను ఉపసంహరించుకోవాలని, పనిగంటలకు పెంపువిధానం రద్దు చేయాలని సిపియం పార్టీగా కోరుతున్నామని, దీనికి వ్యతిరేకంగా జూలై 9న కార్మిక సంఘాల ఆధ్వర్యంలోజరగనున్న జాతీయ సమ్మెకు సిపియం పార్టీ పూర్తి మద్దతు ప్రకటిస్తున్నదనీ,యావత్ కార్మికవర్గం ఐక్యంగా ఈ దాడిని ప్రతిఘటించాలని సిపిఎం పార్టీ విజ్ఞప్తి చేస్తున్నధని తెలిపారు.

# ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగితే..మీ ఓటు ఎవరికి..?

ఆంధ్ర ప్రదేశ్
రాష్ట్రంలో ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగితే మీ ఓటు ఎవరికి అంటూ ప్రతి ఒక్కరికీ ఫోన్‌కు కాల్స్ వస్తున్నాయి. కూటమి పాలనకు ఏడాది పూర్తి అయిన సందర్భంగా ప్రజల అభిప్రాయాలు తెలుసుకుంటున్నారా..? లేక ప్రతిపక్ష పార్టీ చేయిస్తుందా తెలియదు కానీ...ప్రతి ఒక్కరి మొబైల్‌కు ఈ కాల్స్ వస్తున్నాయి. మీ ఓటు వైకాపాకు అయితే 1 నొక్కమని, వేరే వారికి అయితే 2 నొక్కమనీ, టిడిపి,జనసే, బిజెపి కూటమికి అయితే 3 నొక్కమని ఆ కాల్స్ సారాంశం. ఎన్నికలు అయిపోయి ఏడాది మాత్రమే అవుతున్న సందర్భంలో ప్రస్తుత ప్రభుత్వ పనితీరు ఎలా ఉందో తెలుసుకోవాడినికి సర్వే చేస్తున్నారా..? లేక ఇతరత్రా వ్యూహాల కోసం ఇలా చేస్తున్నారో తెలియదు కానీ..ప్రతి ఒక్కరూ దీనిపై చర్చించుకుంటున్నారు. ఏడాది క్రితం బ్రహ్మాండమైన మెజార్టీతో అధికారంలోకి వచ్చిన టిడిపి కూటమి పనితీరుపై ప్రజల్లో మిశ్రమ స్పందన ఉంది. వారు ఇచ్చిన హామీలన్నింటిని నెరవేర్చలేకపోయినా..కొన్ని హామీలను నెరవేర్చారు. అయితే..వాటితో ప్రజల్లో పూర్తి




సంతృప్తి కనిపించడం లేదు. పెన్షన్లు, మద్యం విధానం, రోడ్లు బాగుచేయడం, అమరావతి పునఃనిర్మాణం, పోలవరం ప్రాజెక్టు పనుల్లో వేగం, వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రవేటీకరణ నిలుపుదల, ల్యాండ్ యాక్టింగ్ చట్టం రద్దు, రైల్వేజోన్ ఏర్పాటు, అన్నక్యాంటీన్ల పుఃనరుద్ధర, ఉద్యోగులకు ఒకట తేదీన జీతాలు ఇవ్వడం తదితరాలపై ప్రజల్లో సంతృప్తి వ్యక్తం అవుతోంది. అయితే..అన్నిటికన్నా కూటమి పార్టీలోని ప్రధాన పార్టీ అయిన టిడిపి కార్యకర్తల్లో నెలకొన్న అసంతృప్తే ఆ పార్టీకి పెద్ద ఇబ్బంది. పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కార్యకర్తలతో పనిచేయించుకుని ఇప్పుడు వారిని పట్టించుకోవడం లేదనే విమర్శలు ఉన్నాయి. కార్పొరేట్ శక్తుల చేతిలోకి పార్టీ వెళ్లిందని, సామాన్యకార్యకర్తకు న్యాయం జరగడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. ఈ పరిస్థితుల్లో ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగితో టిడిపి కార్యకర్తలు మొన్నటి ఎన్నికల్లో పనిచేసినట్లుచేయరనే భావన ఉంది. కాగా..వైకాపా పుంజుకుందని ఆపార్టీ అధినేత చెబుతున్నప్పటికీ అంతా నిజం కాదు. ఆయన అవినీతి, అక్రమాలు, అరాచకాలు, నియంతృత్వాన్ని ప్రజలు అప్పుడే మరిచిపోరనే భావన ఉంది. సంక్షేమ పథకాలు అమలు చేయడం లేదనే ఆయన ప్రచారం కొంత వరకూ కింద స్థాయికి వెళుతోంది. దీన్ని ఆసరాగా తీసుకుని బ్రింగ్ బ్యాక్ జగన్ అంటూ వారు ప్రచారం చేస్తున్నా..అది వారికి పెద్దగా కలిసిరావడం లేదు. కొన్ని అసంతృప్తులు, పాలనావైఫల్యాలు ఉన్నా కూటమిపై ప్రజల్లో నమ్మకం ఇంకా చెదిరిపోలేదనే అభిప్రాయాలు ఉన్నాయి. మరి ఈ సర్వేలో ఏమి తేలుతుందో చూడాలి.

# జూన్‌లో పెనుసంచలనం..!?



రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఈ నెలతో ఏడాది కావస్తోంది. కూటమి ఏడాది పాలన ఎలా ఉందనే దానిపై మిశ్రమ స్పందన వ్యక్తం అవుతోంది. భారీ హామీలతో అధికారంలోకి వచ్చిన కూటమి తన హామీలను నెరవేర్చుకోవడానికి కృషి చేస్తోంది. ముఖ్యమైన హామీల్లో కొన్నిటిని ఇంకా నెరవేర్చలేదు. అయితే...గత జగన్ ప్రభుత్వం చేసిన విధ్వంసం నుంచి బయటపడి..ప్రగతితో దూసుకుపోవడం... అంత తేలికైన విషయమే కాదు. జగన్ చేసిన విధ్వంసం నుంచి కోలుకోవాలంటే కనీసం మరో పదేళ్లు పట్టేటట్లుంది. అక్కడ చూసినా..అవినీతి, విశృంఖలత్వం...అరాచకంతో..రాష్ట్రం కోలుకోలేని రీతిలో దెబ్బతింది. అయితే..అనుభవజుడైన చంద్రబాబు తనదైన రీతిలో రాష్ట్రాన్నిముందుకు తీసుకుపోవడానికి శ్రమిస్తున్నారు. ఆయన శ్రమకు ఇప్పుడిప్పుడే ఫలితాలు కనిపిస్తున్నాయి. ఆగమైన రాజధాని మళ్లీ పట్టాలకెక్కింది. ఆగిపోయిన పోలవరం పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ప్రవేట్ పరంకాబోయిన విశాఖ స్టీల్‌ప్లాంట్ ఆగిపోయింది. వివిధ సంక్షేమపథకాలు అమలు అవుతున్నాయి. అయితే..కూటమి ప్రభుత్వం ఎంత కష్టపడినా..అనుకున్నంత మైలేజ్ రాలేదన్నది నిజమే. దీంతో..ప్రతిపక్షస్థానానికి కూడా అర్హత సాధించలేని జగన్ మళ్లీ అధికారం తనదేనని రంకెలేస్తున్నారు. రేపటికి ఆయన ఘోరంగా ఓడి ఏడాది అవుతుంది. ఇంతలోనే..కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో ఎక్కడ లేని అసంతృప్తి కనిపిస్తుందని, ఇంకేం ఉంది..తాను మళ్లీ అధికారంలోకి వచ్చేస్తున్నానని జగన్ ఒకటే కలలు కంటున్నారు. దీనికి కొంత మంది నిజమేనని సర్టిఫికేట్లు ఇస్తున్నారు. అయితే..వాస్తవంగా జగన్‌పై ప్రజలకు ఇంకా కోపం తగ్గలేదు. కొన్ని వర్గాల్లో అయితే..ఆయనపై జీవితాంతం కోపం, అసహ్యం తగ్గనే తగ్గదు. కూటమి ఎంత ఘోరంగా పాలన చేసినా...అసమర్థంగా, చేతగానితనంతో పాలన చేసినా..ఆయా వర్గాలు మాత్రం మళ్లీ జగన్ మొహం చూడడానికి కూడా ఇష్టపడడం లేదు. దీన్ని దృష్టిలో పెట్టుకోకుండా..కూటమిలోని కొందరు సందేహాస్పదులు మళ్లీ జగన్ వస్తాడేమోనన్న సందేహాలు వ్యక్తం చేస్తూ భయపడుతున్నారు. అయితే..జగన్ సంగతి తేల్చడానికి చంద్రబాబు తన వంతు ప్రయత్నాలు తాను చేస్తున్నారు. ఈ పరిస్థితుల్లో ఈ నెలలో అనూహ్యమైన సంఘటనలు జరుగుతాయనే భావన వ్యాప్తి చెందుతోంది.

# ఏడాది పాలనపై 12న కెకె సర్వే విడుదల...!

ఆంధ్ర ప్రదేశ్
గత ఎన్నికల ఫలితాన్ని ముందే ఖచ్చితంగా ఊహించిన కెకె సంస్థ ఇప్పుడు కూటమి ఏడాది పాలనపై ఈ నెల 12న సర్వే విడుదల చేస్తున్నట్లు ప్రకటించింది. ఏడాది క్రితం జరిగిన ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఫలితాలను కెకే సర్వే సరిగ్గా అంచనా వేసింది. ఈ సంస్థ వైకాపాకు కేవలం 13 సీట్లు మాత్రమే వస్తాయని అప్పట్లో ప్రకటించింది. ఈ సర్వే అప్పట్లో పెద్ద సంచలనం సృష్టించింది. ఒకవైపు వైకాపా అధినేత జగన్మోహన్‌రెడ్డి 175/175 గెలుస్తామని ధంకా బజాయించి చెపుతుంటే..కెకె సంస్థమాత్రం ఆయనకు కేవలం 14 సీట్లు వస్తాయని, మిగతా సీట్లన్నీ కూటమి ఖాతాలోకి వెళతాయని ప్రకటించింది. దీంతో..రాష్ట్ర రాజకీయవర్గాలు ఆశ్చర్యపోయాయి. దీన్ని వైకాపా వాళు కొట్టేయగా..కూటమి నేతలు స్వాగతించారు. అయితే..గత ఏడాది ఇదే రోజు విడుదలైన అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు కెకె సంస్థ అంచనా వేసిన విధంగానే




వచ్చాయి. వాళ్లు చెప్పినట్లు వైకాపాకు 14సీట్లు కూడా రాలేదు. 11సీట్లకే వైకాపా పరిమితమైంది. అప్పట్లో ఈ సర్వే సంచలనం సృష్టించింది. కాగా..ఇప్పుడు మరోసారి కెకె సంస్థ కూటమి పాలనపై సర్వేను విడుదల చేస్తామని ప్రకటించింది. జూన్ 12న కూటమి అధికారంలోకి వచ్చి ఏడాది కానున్న నేపథ్యంలో ఆ రోజు కూటమి పాలనపై, ప్రతిపక్ష వైకాపా పనితీరుపై సర్వేను విడుదల చేయనున్నట్లు కెకె ప్రకటించారు. అయితే..ఈ రోజు ఒకటి రెండు విధానాలపై ఆయన సర్వే ఫలితాలను విడుదల చేశారు. వాటిలో ఒకటి మద్యం విధానం. మద్యం విధానం వైకాపా కంటే కూటమిదే బాగుందని, అయితే విచ్చలవిడిగా నెలకొన్న బెల్ట్‌షాపుల వల్ల ప్రజల్లో అసంతృప్తి నెలకొందని ప్రకటించారు. అదే విధంగా సచివాలయ వ్యవస్థ ఉండాలని మెజార్టీ ప్రజలు కోరుకుంటున్నారని, కూటమికి నాయకుడిగా లోకేష్ ఉండాలని 47శాతం మంది కోరుకుంటుండా, 37శాతం మంది పవన్ కళ్యాణ్ ఉండాలని, 13శాతం మంది జూనియర్ ఎన్టీఆర్ ఉండాలని కూటమి వర్గాలు కోరుకుంటున్నాయని ప్రకటించారు. అయితే..వైకాపా వర్గాలు మాత్రం కూటమికి పవన్ కళ్యాణ్ నాయకత్వం వహించాలని కోరుకుంటుండా, 20శాతం మంది జూనియర్ ఎన్టీఆర్ నాయకుడిగా ఉండాలని కోరుతున్నారట. మొత్తం మీద..వివిధ అంశాలపై 12వ తేదీన సంపూర్ణ నివేదికను విడుదల చేస్తున్నట్లు కెకె ప్రకటించారు.

# ఎక్సైజ్ కార్యాలయ ప్రాంగణంలో పర్యావరణ దినోత్సవం

**ఉదయం న్యూస్**



ఈరోజు ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ కార్యాలయ ప్రాంగణంలో పర్యావరణ దినోత్సవం సందర్భంగా హరితాంధ్ర ప్రదేశ్ కార్యక్రమం చేపట్టి పచ్చదనం పెంచే దిశగా నేడు జిల్లా ఎక్సయిజ్ కార్యాలయాల ప్రాంగణంలో డిప్యూటీ కమిషనర్ ఆఫ్ మరియు ఎక్సైజ్ మేడం గారి ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమానికి అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ హనుమంతరావుజిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ రామకృష్ణారెడ్డిసీఐ లు చంద్రహాస్, జయరాం నాయుడు, కృష్ణ, సుబాసిని,రాజేంద్రప్రసాద్ ఎస్సై లు రెహానా,నవీన్ బాబు, ఇంద్రాకిరణ్ తేజ మరియు సిబ్బంది పాల్గొన్నారుఅనంతరం నవోదయం కార్యక్రమం లో భాగంగా నగరం లోని బంగారు పేటలో నాటుసారా స్థావారాలపై దాడులు నిర్వహించిసుమారు 650 లీటర్ల బెల్లం ఊట ను ధ్వంసం చేయడమైనది

# ఫిల్మ్ అవార్డులు




గులాబ్ సలాత్ యాక్షన్ యాక్టర్ T.M.G. క్రియేషన్ న్యూ ముంబై మ్యూజికల్ ఈవెంట్ నుండి నృత్య ప్రదర్శన కోసం బంగారు పతకం మరియు సర్టిఫికేట్ పొందాడు గులాబ్ ఇలాంటి అనేక అవార్డులను అందుకున్నాడు. అతనికి ఢిల్లీ బాలీవుడ్ సినీ రిపోర్టర్ అవార్డు, నాగ్‌పూర్ గౌరవ్ మహారాష్ట్ర అవార్డు, ముంబై జంగౌర్వ్ కార్య దర్పణ్ అవార్డు, వడోదర సినీ మీడియా అవార్డు, వైబ్రంట్ గుజరాతీ ఫిల్మ్ అవార్డులు లభించాయి. గులాబ్ జీవిత చరిత్ర. గులాబ్ గుజరాత్‌లోని ఆనంద్‌లో జన్మించిన యాక్షన్ నటుడు. గులాబ్ తల్లిదండ్రులు చాలా పేదవారు మరియు అతను తన జీవితమంతా మంచం మీద గడిపాడు. కానీ గులాబ్ తండ్రి తమ్మా భాయ్ సలాత్ శారీరక శ్రమ చేయడం ద్వారా తన కొడుకును మంచి స్థానానికి తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నాడు. వారిలో ఒకరు గులాబ్ సలాత్, 8 సంవత్సరాల వయస్సు నుండి బాలీవుడ్ చిత్రాలపై ఆసక్తి కలిగి ఉన్నాడు. అతను ఒకప్పుడు సినిమాల్లో పనిచేస్తానని తన తండ్రికి చెప్పాడు. అతని తండ్రి దీని కోసం కష్టపడి పనిచేయడం ప్రారంభించాడు. అతను పగలు మరియు రాత్రి పనిచేశాడు మరియు తన కొడుకును మార్షల్ ఆర్ట్స్ కరాటే ఆల్ ఇండియా వాడో క్రై కరాటే దో అకాడమీ ఇండియా ఇంటర్నేషనల్ అనే అకాడమీలో చేర్పించాడు. గురువు లేకుండా, నేను ఇప్పుడు డ్యాన్స్ అకాడమీలో చేరాల్సి ఉంటుంది. నృత్యం కోసం, అతను ఆనంద్ జిల్లాను వదిలి జిమ్నాస్టిక్స్ మరియు నృత్యంలో శిక్షణ తీసుకోవడానికి హైదరాబాద్ వెళ్ళాడు. అక్కడ అతను కష్టపడి పనిచేసి హైదరాబాద్ నుండి ఒక సంవత్సరం డిగ్రీ పొందాడు. అతను తన జిల్లా పట్ల తన కర్తవ్యాన్ని చూపించి కొంత పేరు సంపాదించాడు. గులాబ్ తండ్రి తల గర్వంగా ఉంది. ఇప్పుడు నేను నా కొడుకును ముంబైకి తీసుకెళ్లి ఏదైనా సినిమాలో పని చేయించుకుంటాను. ఆనంద్‌ను వదిలి తండ్రి తమ్మా భాయ్ గులాబ్‌ను ముంబైకి తీసుకెళ్లాడు. అక్కడ అతను ఒక దర్శకుడిని కలిశాడు. అతను గులాబ్ తండ్రి తమ్మా భాయ్‌ను ? 15000 మోసం చేశాడు. దర్శకుడు గులాబ్ తండ్రి తమ్మా భాయ్‌ను తన ఉచ్చులో బంధించాడు. అయినప్పటికీ అతనికి ఉద్యోగం రాలేదు. అతను ముంబై వదిలి తన నగరానికి తిరిగి వచ్చాడు. కొన్ని రోజుల తర్వాత, గులాబ్ తండ్రి తమ్మా భాయ్ మరణించాడు. గులాబ్ పూర్తిగా ఒంటరిగా మరియు బలహీనంగా మారాడు. ఇప్పుడు నేను ఏమి చేయాలి? తన తండ్రి మరణం తర్వాత పరిస్థితి ఇలాగే ఉంది. ఆనంద్ చదువుల కోసం రామ్‌నగర్‌లోని మైత్రి విద్యాలయకు వెళ్లేవాడు, ఇంట్లో చాలా సమస్యలు పెరగడం ప్రారంభించాయి. అతనికి ఇద్దరు సోదరులు మరియు ఇద్దరు సోదరీమణులు ఉన్నారు. గులాబ్ తల్లి కొడుకు సోని బెయిన్ కూడా రోజురోజుకూ అనారోగ్యంతో ఉన్నాడు మరియు అతను తన తల్లిని చాలా జాగ్రత్తగా చూసుకునేవాడు. నేను నా తల్లిని కోల్పోకూడదనుకుంటున్నాను. నేను నా తండ్రిని కోల్పోయాను కానీ నా తల్లిని కోల్పోకూడదను కుంటు న్నాను. అక్కడి నుండి నేను నృత్యం చేయడం ప్రారంభించాను. గులాబ్ కొన్ని ప్రదర్శనలు ఇవ్వడం, కరాటే తరగతులు నిర్వహించడం మరియు కొంత డబ్బు వసూలు చేయడం ద్వారా జీవనోపాధి పొందేవాడు. కొన్ని రోజుల తర్వాత అతను ప్రతి ప్రదేశానికి, ప్రతి రాష్ట్రానికి వెళ్లి తన పని కోసం చిత్ర నిర్మాత మరియు దర్శకుడిని అభ్యర్థించాడు, కానీ అతను విఫలమయ్యాడు. అతను తన నగరానికి తిరిగి వచ్చి శిక్షణ ప్రారంభించాడు. నేను నా తండ్రి నగరాన్ని గర్వపడేలా చేస్తానని చెప్పాడు. నేను ధైర్యం కోల్పోలేదు, నా అదృష్టం ఇలా ప్రకాశించింది. అతను జై జై జగ్ జనని దుర్గా మా జై బజరంగబలి అనే సీరియల్‌లో పనిచేయడం ప్రారంభించాడు. అతను సీరియల్స్‌తో పాటు సినిమాల్లో పనిచేయడం ప్రారంభించాడు. అతను తన సినిమా పని కోసం కరాటే, మార్షల్ ఆర్ట్స్, జిమ్నాస్టిక్స్, యోగా, బాడీ స్టంట్స్, బ్రేక్ డ్యాన్స్, లాఠీ, నుంచాకు, కత్తి, రైఫిల్, షూటింగ్ మరియు ఫిల్మ్ యాక్టింగ్ చేసేవాడు, కానీ అతను ఎప్పుడూ పనిచేయడం మానేయలేదు. గులాబ్ ఒక యాక్షన్ నటుడు. నాన్నగారి పేరును ప్రసిద్ధి చేయాలనే నా కలను త్వరలోనే నెరవేర్చుకుంటాను. ఈరోజు గులాబ్ ఒక యాక్షన్ నటుడు. మీడియా కారణంగా, అతను భారతదేశం అంతటా మంచి పేరు సంపాదించుకున్నాడు. మీడియా ప్రజలకు నా హృదయపూర్వక ధన్యవాదాలు.

# కాంగ్రెస్ పార్టీ తరుపున బరిలో నిలిచి 95 వేల మెజారిటీ తో చారిత్రాత్మక విజయం

**ఉదయం న్యూస్ వనపర్తి.**



నాగర్ కర్నూల్ పార్లమెంట్ లో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ తరుపున బరిలో నిలిచి 95 వేల మెజారిటీ తో చారిత్రాత్మక విజయం సాంధించి ఏడాది కాలంలో నాగర్ కర్నూల్ పార్లమెంట్ ప్రజలకు అందుబాటులో ఉంటూ నిరంతరం ప్రజల సమస్యలను పరిష్కరిస్తు,బడుగు బలహీనవర్గాల అభ్యునతి కోసం అహర్నిశలు శ్రమించే నాయకుడు పిలిస్తే పలికే నాయకులు, కార్యకర్తకు ఆపద అంటే తక్షణమే స్పందించే నాయకులు, కార్యకర్త పనిని తక్షణమే పరిష్కరించే నాయకునిగా ఉంటూ ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా,తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ తెలంగాణ రాష్ట్ర ఎంపీల ఫోరం కన్వీనర్ నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి కి హృదయపూర్వకశుభాకాంక్షలు. నాగర్ కర్నూల్ పార్లమెంట్ లో ఒక సంవత్సర కాలంలో శ్రద్ధ పెట్టి చేసిన పనులులి. నాగర్కర్నూల్ పార్లమెంట్ లోని 3 జిల్లాల ఏడు నియోజకవర్గాలు దశల వారీ గా నిరుద్యోగుల కోసం జాబ్ మేళాలు నిర్వహించి నిరుద్యోగులకి నిరంతరంగా ఉద్యోగాలు ఇప్పియ్యగలుగుతున్నారు
ఇది నిరంతర ప్రక్రియ.ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నిరుద్యోగులను పారిశ్రామికులుగా తయారు చేయడానికి వారి కొరకు రుణమేళాలు నిర్వహించి బ్యాంకు అధికారులతో సమావేశం నిర్వహించి
వారికి MSME రుణాలను దాదాపుగా 2000 కోట్లు మంజూరు చేయించగలి వృత్తి నైపుణ్య శిక్షణ తరగతులు తరగతులు నాగర్ కర్నూల్ వనపర్తి గద్వాల జిల్లాలో నిరంతరంగా జరిగే ప్రక్రియ ఇది.నాగర్ కర్నూల్ పార్లమెంటుకు రైల్వే లైన్ దాని గురించి రైల్వే మంత్రిఅశ్విని వైష్ణవ ని రెండుసార్లు కలిసి నాగర్కర్నూల్ రైల్వే లైన్ సర్వే పనులను పూర్తి చేయించడం జరిగింది.అదేవిధంగా దక్షిణ మధ్య రైల్వే ఎండి అరుణ్ కుమార్ జైన్ ని హైదరాబాదులో కలిసి నాగర్కర్నూల్ పార్లమెంట్ రైల్వే దానికి సంబంధించి మాట్లాడడం జరిగింది.

# ప్లాస్టిక్ వస్తువుల వాడకాన్ని పూర్తిగా తగ్గించి పర్యావరణాన్ని పరిరక్షిద్దాం

**భవిష్యత్ తరాల కోసం పర్యావరణాన్ని కాపాడదాం**
**జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

**కర్నూలు, జూన్ 5:**

ప్లాస్టిక్ వస్తువుల వాడకాన్ని పూర్తిగా తగ్గించి పర్యావరణాన్ని పరిరక్షిద్దాం అని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పిలుపు ఇచ్చారు. గురువారం ఉదయం సునయన ఆడిటోరియంలో కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రపంచ పర్యావరణ దినోత్సవ సమావేశంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు..ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రకృతిని కాపాడుకోవలసిన అవసరం ఉందని తెలిపారు..అదే విధంగా కాలుష్యాన్ని నివారించడం, పర్యావరణ సమతుల్యతను నిర్వహించడం లక్ష్యాలుగా పర్యావరణ దినోత్సవం జరుపుకుంటున్నామన్నారు.. 1972 వ సంవత్సరం లో యునైటెడ్ నేషన్స్ జనరల్ అసెంబ్లీ తీర్మానం ప్రకారం జూన్ 5 వ తేదీన ప్రపంచ పర్యావరణ దినోత్సవంగా ప్రకటించడం జరిగిందన్నారు.. పర్యావరణ పరిరక్షణ లో భాగంగా ప్రతి సంవత్సరం ఒక థీమ్ ను నిర్దేశించుకుని, ఆ థీమ్ ను అమలు చేయడం జరుగుతోందన్నారు. ఇందులో భాగంగా ఈ ఏడాది "ప్రపంచ వ్యాప్తంగా ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేయడం" అనే థీమ్ తో పర్యావరణ దినోత్సవాన్ని జరుపుకుంటున్నామన్నారు. ప్రపంచవ్యాప్తంగా ప్లాస్టిక్ ను పూర్తిగా నిర్మూలించాలన్న లక్ష్యంతో కృషి జరుగుతోందని, ఇందులో మనమందరం భాగస్వాములు కావాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ప్లాస్టిక్ కాలుష్యం వల్ల పర్యావరణ పై తీవ్ర ప్రభావాన్ని చూపుతోందని, అందువల్ల ప్లాస్టిక్ ని తమ జీవన శైలి నుండి నిషేధించుకోవడం చాలా అవసరమని తెలిపారు. ప్రపంచంలోనే అత్యధికంగా భారతదేశంలో ప్లాస్టిక్ వాడకం జరుగుతోందని, 1/5 వంతు ప్లాస్టిక్ వస్తువులను దాదాపు 9.5 మిలియన్ టన్నుల ప్లాస్టిక్ వస్తువులు ఉంటున్నాయని తెలిపారు. దీనిని నివారించే చర్యలు మనం కూడా చేపట్టాలని కోరారు. సముద్రం లో వేల కోట్ల మిలియన్ టన్నుల్లో ప్లాస్టిక్ చేరిపోయిందని, అలాగే భూమి పొరల్లో కూడా చేరిపోయిందని, అందువల్ల నీటి కాలుష్యం తో పాటు భూగర్భ జలాలు కూడా తగ్గిపోతున్నాయన్నారు.. సముద్రం, భూమి కాకుండా చివరకు మన శరీరంలో కూడా ప్లాస్టిక్ చేరిపోయి వివిధ రకాల క్యాన్సర్ వ్యాధులు రావడానికి కారణం అవుతోందన్నారు..ఇది ఇలాగే కొనసాగిస్తే సహజ వనరులు పూర్తిగా దెబ్బ తినే అవకాశం ఉందని కలెక్టర్ ఆందోళన వ్యక్తం చేశారు.. ఇప్పటికైనా మనం మేల్కొనవలసిన అవసరం ఉందన్నారు..కావున మనం ప్లాస్టిక్ వాడకం పూర్తిగా తగ్గించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు..ప్లాస్టిక్ కు బదులుగా పునర్వినియోగించే వస్తువులను వాడాలని సూచించారు. ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే అనర్థాలపై ప్రజలకు పూర్తిగా అవగాహన కల్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పర్యావరణ సమతుల్యత కోసం విరివిగా చెట్లను పెంపకం చేయాల్సిన అవసరం ఉందన్నారు...మానవుడు పుట్టినప్పటి నుండి చనిపోయే వరకు చెట్ల అవసరం ఉంటుందని, కావున ప్రతి ఒక్కరూ బద్ధకం వీడి చెట్ల పెంపకాన్ని చేపట్టాలని కలెక్టర్ కోరారు. భవిష్యత్ తరాలకు మంచి పర్యావరణం అందించేలా మనందరం చర్యలు తీసుకోవాలని, ఇందుకోసం కృషి చేద్దామని కలెక్టర్ పిలుపు ఇచ్చారు. కర్నూలు మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ... పర్యావరణం కు ప్లాస్టిక్ వల్ల జరిగే నష్టాలను వివరిస్తూ ప్రజలు తమ
ఇంటిలోని వ్యర్థాలను ఇంటి బయట కాలువల్లో వేస్తున్నారని, ఇందువల్ల నీటి ప్రవాహం ఆగిపోయి దోమలు పెరిగి, ప్రజల అనారోగ్యనికి కారణమవుతోందని తెలిపారు.. కావున ప్రజలు కాలుష్య నివారణకు తగిన సహకారం అందించాలని కోరారు..తడి చెత్త, పొడి చెత్త వేరు చేసి మున్సిపల్ కార్మికులకు అందజేయాలని కోరారు. ప్రమాదకరమైన వ్యర్థాలను విడిగా అందజేయాలని కోరారు.పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఎస్ ఈ శంకర్ నాయక్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కొరకు జిల్లా యంత్రాంగం గత వారం రోజులు నుండి అనేక కార్యక్రమాలు చేపడుతూ ప్రజలకు పూర్తి అవగాహన కల్పించే చర్యలు చేపట్టామని తెలియజేశారు.పర్యావరణానికి నష్టం కలిగించే వస్తువులతో, స్లోగన్లతో విద్యార్థులు అనేక వేషధారణలతో అవగాహన కల్పించారు. పర్యావరణం పరిరక్షణ చేయాలన్న సందేశంతో కళాజాతల ద్వారా, పాటలు, నృత్యాల ద్వారా చైతన్యం కలిగించారు..

